Regd. No. H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 26-5-1978

రండి! త్వరపడండి!
రూ. 100 వస్త్రములను కొని
రూ. 15000 ఉచితబహుమతులను
పొందండి
మొదటి బహుమతి
ఆల్విన్ పుష్పక్ స్కూటరు
రెండవ బహుమతి-
టెలివిజన్
ఇంకనూ 50 విలువైన బహుమతులు కలవు
పూర్ణా డిపార్టుమెంటల్ స్టోర్స్
సబేదారుపేట - నెల్లూరు.


# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 21





# పొరపాటును సవరించుకోడానికా వెంగళరావుగారి రాజీనామా?



మాజీమంత్రి, పార్లమెంటు సభ్యులు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించబడ్డారు. రాష్ట్ర కాంగ్రెస్ అంటే చెన్నారెడ్డి కాదు; బ్రహ్మానందరెడ్డి.

విజయభాస్కరరెడ్డిగారి నియామకం వార్త కొత్తగా ఏమీ లేదు. కొంతకాలంగా ప్రస్తావనలో వుంటున్నదే. ఢిల్లీలో బ్రహ్మానందరెడ్డిగారి ఆంధ్ర అనుయాయులందరు సమావేశమై, 'ఏకగ్రీవంగా' విజయభాస్కరరెడ్డి నియామకాన్ని సూచించారు. వాళ్ళు సూచించడంలో విశేషం లేదు; అప్పట్లో శ్రీ విజయభాస్కరరెడ్డి ఆ పదవిని పొందడానికి మంత్రిమనసు చేసుకోవడమే విశేషం.

విజయభాస్కరరెడ్డి గారి నియామకం రాష్ట్రనాయకులందరి సమ్మతితో జరగలేదని, వెంగళరావు గారికి కూడా తెలియదని, ఆయనతో సంప్రదించకుండానే జరిగిన విషయం, బ్రహ్మానందరెడ్డి వైఖరి పట్ల నిరసనగా, శాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ఆయన రాజీనామా యిచ్చేవరకు తెలియదు. వెంగళరావు రాజీనామా ఆశ్చర్యం కల్గించడం లేదుగాని, ఆయన ఎరుక లేకుండా—లేదా ఆయన సమ్మతి లేకుండా—ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని నియామకం జరగడం మాత్రం విస్మయాన్ని కల్గిస్తున్నది. సమష్టి నాయకత్వం, అంతరంగిక ప్రజాస్వామ్యం అంటూ బ్రహ్మానందరెడ్డి వంటి కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రకటనల డొల్లతనం దీంతో బయటపడింది.



రాష్ట్రకాంగ్రెస్ నామినేటెడ్ ప్రెసిడెంటు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి.

వెంగళరావుకు ఇంతే కావాలి అనిపిస్తుంది. ఎన్నికలకు ముందు ప్రదేశ్ కాంగ్రెస్‌లో చీలిక రాదని భావించి, కొందరు మంత్రులు రాజీనామా యిచ్చి జనతాలో చేరింది రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్ష నియామకం విషయంలోనే. వెంగళరావు బ్రహ్మానందరెడ్డితో కుమ్మక్కయి, ఎవరితోనూ సంప్రదించకుండా, ఎవ్వరికీ చెప్పకుండా రహస్యంగా తన రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడ్ని చేశారు. తాను ముఖ్యమంత్రి కావడానికి, నాలుగేళ్ళు నిరంకుశంగా పరిపాలించడానికి, జనరంజకుడు కావడానికి అవకాశం కల్పించి, అన్నివిధాల అండగా నిలచిన ఇందిరాగాంధీకి ఎగనామం పెట్టి, సర్వస్వం బ్రహ్మానందరెడ్డే అనుకున్నాడు వెంగళరావు. తప్పొప్పో, రాజకీయంగా అవసరమై, సి.ఎఫ్.డి. లోకి పోయే ఆలోచనలో వుండిన బ్రహ్మానందరెడ్డిని ఇందిరాగాంధీ కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి చేస్తే, నిరసనగా ముఖ్యమంత్రిత్వానికి రాజీనామా గోకిపారేసిన వెంగళరావు, తర్వాత తన చేత రాజీనామా ఉపసంహరింపజేసి, ముఖ్యమంత్రిగా కొనసాగే అవకాశం కల్పించిన ఇందిరాగాంధీని వదలి, బ్రహ్మానందరెడ్డి శరణుజొచ్చాడు వెంగళరావు. తాను ఆమెకొటి [illegible] నమ్మకం కలిగించి, తీరా ఎన్నికలొచ్చేసరికి ఇందిరాగాంధీని మోచే[illegible]చూపి, బ్రహ్మానందరెడ్డి పంచన చేరాడు వెంగళరావు. బ్రహ్మానందరెడ్డే సర్వస్వం అనుకొని, విడుదాలి తెప్ప తగలబెట్టినట్లు తాము ఇందిరాగాంధీకి 'శల్యం' [illegible] దామని, అందువల్ల ఆమె పార్టీ గెలవదని స్వార్థంగా మాట్లాడాడు వెంగళరావు. బ్రహ్మానందరెడ్డి కాంగ్రెస్ పార్టీకి సూటిపోట్లు ప్రతాపాన్యాకమైనదని, ఇందిరాగాంధీ [illegible] వెంగళరావు. అటువంటి వెంగళరావును సరాసరి [illegible] కుండా, బ్రహ్మానందరెడ్డి [illegible] గెస్

అధ్యక్షుణ్ణి నియమించాడంటే, అంతే కావాలనిపించడం సహజం. తనను తాను మరచిపోయి, అంతా తనమహిమే ననుకున్న వెంగళరావుకు మంచిశాస్తి జరిగిందనుకోవడం కూడా సహజమే.

ఇంతకూ వెంగళరావు శాసనసభ పార్టీ నాయకత్వానికి బెదరింపుగా రాజీనామా యిచ్చి పూరుకుంటాడా, కాంగ్రెసు నుంచి కూడా వైదొలగుతాడా? తాను కాంగ్రెసులోనే వుంటానని ఆయన ప్రకటించాడనుకోండి. కాని ఆయన సముచితస్థానం ఇందిరా కాంగ్రెసులోనే కాని, బ్రహ్మానందరెడ్డి కాంగ్రెసులో కాదని అనేక అభిమానుల అభిప్రాయం. ఇందిరాగాంధీకి విశ్వాసపాత్రుడుగా, అతిసన్నిహితుడుగా వుండిన వాడు వెంగళరావు. ఎమర్జెన్సీ ప్రకటన వర్తమానం అతిరహస్యంగా బొంబాయి, బెంగుళూరు ముఖ్యమంత్రులకు అందజేసిన ఇందిరాగాంధీ అంతేవాసి వెంగళరావు. ఇందిరాగాంధీ ఇరువైసూత్రాల పథకానికి క్రియారూపమిచ్చి, తాను జనరంజకుడై ఇందిరాగాంధీకి కీర్తిదెచ్చినవాడు వెంగళరావు. ఒక్కమాటలో చెప్పాలంటే— వెంగళరావు, వెంగళరావు ముఖ్యమంత్రిత్వం ఆ నాలుగేళ్ళు ఇందిరాగాంధీతో తాదాత్మ్యం చెందాయి. వెంగళరావు భవిష్యత్తు ఇందిరాగాంధీ భవిష్యత్తుతో ముడివడిపోయింది. అటువంటి వెంగళరావు క్లిష్టసమయంలో ఆమెను వదలి,

—[illegible] 8వ పేజీ

మద్రాసు వచ్చినపుడు
మాంసాహారానికి ఒక ప్రత్యేక చిహ్నముగా
నెల్లూరువారి హృదయములో చెరగని ముద్రవేసుకొనియున్న
మీ "నవయుగ" ను
మరచిపోకండి.

శుచి. శుచి
నవయుగ రుచి
నాణ్యతలకు పెట్టిందిపేరు

14 సంవత్సరాలుగా మేము చేస్తున్న కృషికి ఫలితం
మీ ఆదరాభిమానాలే

"నాన్ వెజిటేరియన్" అనబడు పూర్తి పదార్థము లభించును

హోటల్
నవయుగ
( ఏర్ కండిషన్డ్ )
మైలాపూరు - మద్రాసు-4

PHONE 1843:

M.B.,B.S.

ENTRANCE

II BATCH : 5-6-78

రాజు
ట్యుటోరియల్స్

H.O.
Near-
V. R. College
NELLORE-1

BRANCH
Opp.
Fish Market
NELLORE-1

చారిత్రక పరిశీలన ★★★ గోపి

# నెల్లూరు సంస్కృతపాఠశాలకు పునాదిరాయి పడిందెప్పుడు?



34 యేళ్లపాటు ప్రిన్సిపాల్‌గా వుండిన గాజులపల్లి హనుమచ్ఛాస్త్రి

నెల్లూరు వేద సంస్కృత కళాశాల పుట్టు పూర్వోత్తరాలు తెలుసుకోవాలంటే థియొసాఫికల్ సొసైటీ దాకా పోవలసిందే. థియొసాఫికల్ సొసైటీ వ్యవస్థాపకులైన కల్నల్ హెచ్. ఎస్. ఆల్కాట్, మేడమ్ హెచ్. పి. బ్లావట్‌స్కీ 1882 మే 3 తేదీ మద్రాసులో బయల్దేరి 4 తేది సాయంత్రం ముత్తుకూరు తీరం చేరారు. అక్కడ నెల్లూరు 'ప్రతినిధులు' బ్రహ్మాండమైన స్వాగతమిచ్చి వారిని నెల్లూరు తీసుకురావడం, నెల్లూరులో వారి ఉపన్యాసాలు నిర్వహించటమే కాక, దివ్యజ్ఞానసమాజ శాఖ స్థాపించి సభ్యులను చేర్పించడం వగైరా విశేషాలు గురించి మద్రాసుకు చేరిన తరువాత ఆల్కాట్ 'ఓల్డ్ డైరీ లీవ్స్' (Old Diary Leaves) లో చేసిన వర్ణన ఇది—

"Start 7 P M 3-5-1882. Buckingham canal a famine relief work during the tragical epoch of Duke of Buckingham, Govern rship of Madras.

"Next eve 4-5-82 5 P M Muthukur... landed to go overland to Nellore, a distance of 15 Miles.

"A large delegation was waiting for us. We were conducted to a tent where refreshments were offered and our hands and necks were full of fragrant flowers. An address of welcome was responded to and in due time we found ourselves in a phaeton with coolies for our horses. Like active followers they ran us along so as to cover the distance within two hours...

"We got to Nellore at 11 P M and received an ovation. A splendid house had been fitted up for our party; there were many flowers and decorative greenery, and late as was the hour, I had to reply to two addresses.- One in Sanskrit and the other in English, after which we were allowed to go to our beds, tired out.

A lecture was given the next day, the following one was devoted to editorial work and admissions to memberships, in the eve a delegation of most learned pandits of the district came and put us questions and at 11 p. m. we formally organised the (6-5-1882) Nellore T S (Theosophical Society). A lecture on 9-5-82 more admissions of candidates and more writing finished up our business at Nellore, and then we moved down to a canal station called Mypaud whither the boat had been taken to save eighteen miles of canal-travelling..."

- ఇది 1882 లో నెల్లూరులో దివ్యజ్ఞాన సమాజశాఖ స్థాపనకు సంబంధించిన సాక్ష్యాధారం. ఇందులో నెల్లూరు 'ప్రతినిధులు', పండితులతో తమ సమావేశాలు, చర్చల ప్రస్తావనవుంది; తర్వాత ఇక్కడ దివ్యజ్ఞాన సమాజపుటూడలు దిం పిన దాఖలావుంది. కానీ సంస్కృత పాఠశాల స్థాపన మీటా మాత్రంగానైనా జరిగినట్టు ఎక్కడా చెప్పబడ లేదు.

అనాటికి సంస్కృత పాఠశాలలు స్థాపించాలే అలోచన, తద్వారా హిందూ ధర్మ ప్రచారం సాగించాలనే ప్రయత్నం దివ్యజ్ఞాన సమాజానికి ఉందనడానికి తగిన ఆధారాలేవీ కనబడ్డంలేదు. దివ్యజ్ఞాన సమాజం మద్రాసుకు తరలించబడిన తర్వా

— 7 వ పేజీ



ఆంధ్ర వ్యాకేశ్ బాలల అకాడమీ నిర్వహించిన పోటీల్లో ద్వితీయ బహుమతిని ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారి సతీమణి శ్రీమతి సావిత్రి నుండి స్వీకరిస్తున్న వి. ఆర్. హైస్కూలు పదవ తరగతి విద్యార్థి వి. ఎల్. శాంతకుమార్.



ప్రస్తుతపు ప్రిన్సిపాల్ ఉడాలి సుబ్బరామశాస్త్రి





## నెల్లూరు పట్టణ గృహ యజమానులకు

నెల్లూరు జిల్లా గృహ యజమానులు మరియు విద్యుచ్ఛక్తి వాడకందార్ల సంఘమువారి

—విజ్ఞప్తి—

అయ్యా!

పై సంఘమువారు ఇంటి అద్దె పన్నుల విషయమై హైకోర్టులో దాఖలు చేసిన రిట్ అపీలు ఫలితంగా పాతపన్ను, హెచ్చించిన పన్నులో సగభాగం చెల్లించవలసినది తీర్పు యిచ్చియున్నారు. సదరు అవకాశం పట్టణమంతటికి కల్పించవలసినదిగా అనేకమంది గృహ యజమానులు పై సంఘమువారిని కోరినందున, ప్రభుత్వముతో సంప్రతించి యీ అవకాశమును అందరికి కల్పించదలచియున్నాము. ఈ అవకాశము సంఘ సభ్యులకు మాత్రమే వర్తించును. కనుక గృహయజమానులందరు వెంటనే పై సంఘములో సభ్యులుగా చేరవలసినదిగా కోరుచున్నాము. వివరములు వెంటనే ఆఫీసుకు విచ్చేసి, కనుగొనవలసినదిగా కోరుచున్నాము.

సభ్యత్వ రుసుము : రూ 5-00

ఈ క్రింద ఉదహరించిన అడ్రసులలో కూడా సభ్యత్వ రుసుము చెల్లించి రశీదు పొందవచ్చును.

(1) 16/9, ఉత్తరాది అగ్రహారం ఆఫీసు
(2) నవయుగం ప్రెస్, అదారివీధి - నెల్లూరు
(3) బయ్యక్కి తెంబరు దర్శి నారాయణశెట్టి సంతపేట.
(4) దర్శా చిన్న కేశవులు, జ్యూయలరీ మర్చంటు, చిన్నబజారు
(5) ఆంధ్రరంజని ప్రెస్, నేషనల్ డ్రగ్ కంపెని
(6) డాక్టర్ సి. వి. రావు, రామమూర్తినగర్
(7) మాదాల గోపాలయ్య, కన్యకాపరమేశ్వరి దేవాలయం ఆఫీసు. స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు
(8) అయితా సుబ్బరాయుడు, వెంకటేశ్వర నగర్, నెల్లూరు.
(9) బయ్యా వెంకటస్వామిశెట్టి నవాబుపేట, నెల్లూరు.
(10) శ్రీమతి సైదా సుశీలాదేవి, అనకట్టరోడ్డు రంగనాయకులపేట-నెల్లూరు

ఇట్లు,
సి. సి. సుబ్బరాయుడు
(ప్రెసిడెంటు)

